నేడు రేపు రాష్ట్రపతి పర్యటన

విశాలాంధ్ర - తిరుపతి : ఈ నెల 4, 5 తేదీలలో భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము గారు తిరుమల, తిరుపతి రెండు రోజుల పర్యటనలో భాగంగా తిరుపతిలో రాష్ట్రపతి పర్యటన ప్రదేశాలను అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు శనివారం ఉదయం జేసి డి.కె. బాలాజీతో కలసి జిల్లా కలెక్టర్ కె. వెంకటరమణ రెడ్డి పరిశీలించారు. భారత రాష్ట్రపతి రేణిగుంట విమానాశ్రయం రాత్రి సమయంలో చేరుకోనున్నారని లైటింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలని సూచించారు. అనంతరం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆడిటోరియం వద్ద ఏర్పాటు కానున్న మహిళా సాధికారిత స్టాల్స్ , ఆడిటోరియంలో నిర్వహించనున్న ముఖాముఖి కార్యక్రమం ముందస్తు ఏర్పాట్లు వంటివి పరిశీలించారు. కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ఈ నెల 4న రాత్రి 9.30 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారని, మినిస్టర్ ఇన్ వైటింగ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి హెూదాలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె. నారాయణ స్వామి స్వాగతం పలకనున్నారని తెలిపారు. అనంతరం తిరుమలకు చేరుకొని రాత్రి బస చేస్తారు. తేది. 5 న ఉదయం తిరుమల శ్రీవరాహ స్వామి, శ్రీవారిని దర్శించుకుని తిరుపతి అలిపిరి వద్ద గోమందిరం ఉ.11.35 గంటలకు సందర్శించనున్నారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మ.11.55 గంటలకు చేరుకొని, ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేస్తున్న స్టాల్స్ ను పరిశీలించి, అనంతరం ఆడిటోరియంలో యునివర్సిటీ విద్యార్థినిలతో , అద్యాపకులతో, ప్రొఫెసర్లతో ముఖాముఖి నిర్వహించి, తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకుని మ.1.40 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని ఢిల్లీకి బయలుదేరి వెళతారని అన్నారు. కలెక్టర్ పర్యటనలో నగర పాలక సంస్థ కమీషనర్ అనుపమ అంజలి,ఆర్డీఓ కనక నరసా రెడ్డి, డిఆర్డీఏ పి డి, జ్యోతి, మెప్మా పిడి,రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ద్రావిడ విశ్వవిద్యాలయంలో
ఎలాంటి కోర్సులను రద్దుచేయడంలేదు

- రిజిస్ట్రార్ డా.వేణుగోపాల్ రెడ్డి

విశాలాంధ్ర - కుప్పం: ద్రవిడియన్ యునివర్సిటీ లో కొన్ని కోర్సులను రద్దు చేస్తున్నట్లు కొన్ని పత్రికల్లో, షోషల్ మీడియా నందు ప్రచురితమవడం వర్సిటీ అధికారులు స్పందించారు. అవన్నీ అవాస్తవమని యూని వర్సిటీ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్శిటీలో అడ్మీషన్లను చేపడుతున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ డా. ఏ.కే వేణుగోపాల్ రెడ్డి ఓ ప్రకటన లో తెలిపారు. ప్రస్తుతం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు సంబంధించి 30 మంది విద్యార్థులు చేరితేనే కోర్సును కొనసాగించమని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. అయితే కుప్పం నియోజకవర్గం మారుమూల ప్రాంతంలో ఉండటంతో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో వుంచుకుని వర్శిటీ అన్ని విభాగాలతో చర్చించి కనీసం 20 మంది విద్యార్థులు చేరినా కోర్సులను కొనసాగిస్తామని వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తుమ్మల రామకృష్ణ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎలాంటి కోర్సులను రద్దు చేసే యోచన వర్శిటీకి లేదన్నారు. ఈ సంవత్సరం సంబంధిత కోర్సులో తగినంత మంది విద్యార్థులు చేరకపోతే ఆ కోర్సుకు సంబంధించిన తరగతులు జరగవని తెలిపారు. ఆ కోర్సు మాత్రం మనుగడలోనే వుంటుందని వచ్చే విద్యా సంవత్సరం సరిపడా విద్యార్థులు చేరితే వాటి తరగతులు జరుగుతాయని స్పష్టం చేశారు. వర్శిటీ ప్రతిష్టకు భంగం కలిగించేలా, వర్శిటీ పేరు ప్రతిష్టలను దెబ్బతీసే విధంగా పత్రికల్లో, సోషల్ మీడియా లో కథనాలు ప్రచురించడం సమంజసం కాదని, పూర్తి సమాచారాన్ని తెలుసుకున్న తరువాత కథనాలు ప్రచురిస్తే బావుంటుందన్నారు. వర్శిటీ అభివృద్ధికి తమ సాయశక్తులా అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఇక్కడి విద్యార్థుల కోసం వర్శిటీకి ఏపీ పీజీ సెట్ పరీక్షా కేంద్రాన్ని తీసుకురావడానికి శాయశక్తులా కేంద్రాన్ని సాధించామన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వర్శిటీ అధ్యాపకులకు ఫేస్ రికగ్నిషన్ యాప్ ద్వారా హాజరు నమోదును చేపడుతున్నామన్నారు. వర్శిటీలో నాణ్యమైన విద్యతో పాటు యుజిసి ఎఫ్.ఆర్.ఎఫ్, నెట్ వంటి అత్యున్నత పోటీ పరీక్షలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణను ఇస్తున్నామన్నారు. ఇక్కడ విద్యనభ్యసించే విద్యార్థులకు ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా ఉద్యోగ అవకాశలు కల్పిస్తున్నామన్నారు. కావున కుప్పం ప్రాంత విద్యార్థులు, తల్లిదండ్రులు వర్శిటీపై వస్తున్న అవాస్తవ కథనాలు, అవాస్తవ సోషల్ మీడియా కథనాలను దుష్ప్రచారాలను నమ్మొద్దని పిలుపునిచ్చారు. వర్శిటీలో ఎలాంటి విద్యాపరమైన సమాచారం కోసం రిజిస్ట్రార్ కార్యాలయంలో సంప్రదించవచ్చని స్పష్టం చేశారు.

పెంచలమ్మకు పునర్జన్మనిచ్చిన ఎంజిఎం హాస్పిటల్ వైద్యులు

ఎంజిఎం హాస్పిటల్స్ వైద్య బృందం శ్రమకు ఫలితం

వైద్య బృందాన్ని అభినందించిన ఎంజిఎం హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్.

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : కొన ఊపిరితో ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్లో చేరిన పెంచలమ్మకు ఎంజిఎం హాస్పిటల్ వైద్యులు వైద్య చికిత్సలు చేసి, పునర్జన్మను ప్రసాదించారు. శేషమనాయుడు కండ్రిగకి చెందిన పెంచలమ్మ (45), పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు వెంటనే శ్రీకాళహస్తి ఎంజిఎం హాస్పిటల్ నందు జాయిన్ చేశారు. కొన ప్రాణంతో కొట్టుమిట్టాడుతూ వున్న ఆమెను ఎంజిఎం హాస్పిటల్ అత్యవసర, క్రిటికల్ కేర్ విభాగం డాక్టర్ ఐశ్వర్య, డాక్టర్ పవన్, లిడాక్టర్ జంబురాజు, డాక్టర్ ప్రవీణ్ లు వారం రోజులుగా వెంటిలేటర్ పై చికిత్స అందించగా కార్డియాలజీ విభాగం లిడాక్టర్ వివేక్ చైతన్య, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ తేజస్విని ఎంజిఎం హాస్పిటల్ ఎమర్జెన్సీ మెడికల్ టీం పర్యవేక్షణలో దాదాపు వారం రోజుల పాటు నిర్విరామ కృషితో ప్రాణాన్ని కాపాడగలిగారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ మా ఎంజిఎం హాస్పిటల్స్ నందు 24 గంటలు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో వుంటాయని, అలాగే పెంచలమ్మ ప్రాణం కాపాడిన ఎంజిఎం హాస్పిటల్స్ వైద్య బృందాన్ని అభినందించారు. పెంచలమ్మ కటుంబ సభ్యులు ఎంజిఎం హాస్పిటల్ యాజమాన్యంనకు, 24 గంటల మెడికల్ ఎమర్జెన్సీ టీమ్నకు కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ పాలనకు స్వస్తి పలకండి : బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అరాచకాలకు పాల్పడుతున్న వైసీపీ ప్రభుత్వానికి స్వస్తి చెబుదామని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకరవర్గం బాధ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 8వ వార్డు పరిధిలో శనివారం 'ఇదేం ఖర్మ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... వైసీపీ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం బాగా పెరిగి పోయిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవడంతో ప్రజల బతుకు ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం లేకుండా చేస్తానని ఎన్నికల ముందు చెప్పి ఆఖరికి మధ్యాంధ్ర ప్రదేశ్ గా మార్చాదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కనీసం ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదన్నారు. ఎక్కడ చూసినా కబ్జాలు పెరిగి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో అవినీతి రాజ్యమేలుతోందన్నారు. రైతు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా చేశారన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప... వైసీపీ పాలనలో ఏమీ జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి.విజయ్ కుమార్ , నియోజకవర్గ పరిశీలకుడు మల్లిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మిన్నల్ రవి, రాష్ట్ర కార్యదర్శులు దశరథ చారి, గాలి చలపతి నాయుడు, గురవారెడ్డి, మునిరాజా నాయుడు, కంట రమేష్, సుబ్బయ్య, చక్రాల ఉష, ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో ఆర్థిక నేరస్తులకు గ్రీన్ సిగ్నల్: జనసేన

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్ : ఆంధ్రప్రదేశ్ లో ఆర్థిక నేరస్తులను ప్రోత్సహిస్తూ డ్రగ్స్ తదితర వ్యాపారాలు, మసాజ్ సెంటర్లను నడిపే వాళ్ల కు, టిటిడి పాలకమండలిలో సభ్యులుగా అవకాశం ఇవ్వడం లోనే వైకాపా అవినీతి భండారం కనిపిస్తుందని జనసేన పార్టీ తిరుపతి అసెంబ్లీ ఇంచార్జ్ కిరణ్ రాయల్ స్థానిక శనివారం ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ అడ్వకేట్ ముక్కు సత్యవంతుడు, బాబ్జి, హేమ కుమార్, మునస్వామి, మనోజ్, రాజేష్ తో కలిసి కిరణ్ మాట్లాడుతూ శేఖర్ రెడ్డి , పార్థసారధి రెడ్డి లాంటి వాళ్లకు టిటిడి పాలక మండలి లో కోట్లు పుచ్చుకొని అవకాశం కల్పించడం దారుణ మన్నారు, ఇలానే కొనసాగితే టీటీడీని కూడా పక్క రాష్ట్రాలకు అమ్మేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం కల్పించే అన్ని వసతులను అమర్ రాజా ఫ్యాక్టరీలో కల్పించి కార్మికుల శ్రేయస్సు కోరుతూ వేల మందికి జీవనాధారం ఇస్తుంటే, అలాంటి ఫ్యాక్టరీని తెలంగాణకు వెళ్లేలా వైసీపీ పాలకులు పీడించి పాలించారన్నారు, ఇలా చిన్న , చిన్న కంపెనీ వాళ్లు కూడా పక్క రాష్ట్రాలకు పారిపోయారని స్పైడర్ సినిమాలో విలన్ సూర్యలా ఏపీలో సీఎం జగన్ ప్రజలు ఏడుస్తుంటే ఆనందించడం జరుగుతున్నదని విమర్శించారు. సీఎం బాటలోనే మంత్రులు కూడా రాష్ట్రాన్ని పీడించుకునే కోణంలో నడుచుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దివ్యాంగులకు భవిత కేంద్రాలు ఆధారం

విశాలాంధ్ర - ఐరాల: అంగవైకల్యం శాపం కాదని భవిత కేంద్రాలు ఆధారంగా చేసుకుని ఉన్నత చదువులు చదవాలని ఎంఈఓ వేణుగోపాల్‌రెడ్డిఅన్నారు. ఐరాల మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు శనివారము దివ్యాంగుల దినోత్సవంను సమగ్రశిక్ష అభియాన్ ఐ .ఈ. ఆర్. టి .కవిత ఆధ్వర్యం లోఘనంగా జరిపారు . ఈ సందర్భంగా ఎంఈఓ వేణుగో పాల్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ఎంతో మంది ఉన్నత చదువులు చదివి ఉన్నత అధికారులు గాను, సినిమా ఇండస్ట్రీలో గాని ఎంతో ఉన్న స్థాయికి ఎదిగారు అని అన్నారు. తల్లిదండ్రులు దివ్యాంగుల పట్ల అలసత్వం చూపుకుండా వారి ఉన్న స్థాయికి ఎదిగే విధంగా కృషిచేయాలని అన్నారు. డబ్బు కోసము లేదా ఆస్తికోసం మేనరికపు వివాహాలు చేసుకో వడం వల్ల దివ్యాంగులుగా పిల్లలు పుడుతున్నారు. దీనిపై అనేక స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు.పిల్లలను అంగవైకల్యం ఉందని ఇంటిలోనే పెట్టుకోకుండా భవిత కేంద్రాల్లో చేర్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిల్లల కోసం అనేక సౌకర్యాలు కల్పించుతుందని, వారికి మంచి పోషక ఆహారాలను అందించి వారు తెలివవంతులుగా తీర్చే విధంగా భవిత కేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. ఐఈఆర్‌టి కవిత మాట్లాడుతూ ప్రతి మండలంలో ఒక భవిత కేంద్రం ఉంటుందని అందులో వివిధ సేవలు పిల్లలకు అందిస్తున్నామన్నారు. ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య అందిస్తున్నామని అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు వీల్ సైకిల్, వినికిడి యంత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐరాల ఎంపీపీ స్కూల్ ప్రధానోపా ధ్యాయులు ప్రతాప్ రెడ్డి, ఎస్ టి యు నాయకులు యుగంధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గోపి, పీసీ సే, మహిళా పోలీసు భవ్య, మరియు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అరిగివారిపల్లెలో చెవిరెడ్డి పెళ్ళి కానుక పంపిణి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు, తుడా చైర్మన్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మన నియోజక వర్గంలో జరుగుతున్న పెళ్లిళ్లకు తన సొంత నిధులతో పెళ్లి కానుకను అందిస్తు న్నారు. అందులో భాగంగా శనివారం చంద్రగిరి మండలం, పనపాకం పంచాయతి అరిగివారిపల్లెలో కసా రామక్రిష్ణయ్య,కుమారుడు కసా బాలాజి, ఆవుల దొరస్వామి కుమార్తె భూమిక వివాహం శనివారం జరగనుంది.ఈ సందర్భంగా చంద్రగిరి దక్షిణ మండల అధ్యక్షులు అగరాల దేవారెడ్డి పెళ్ళి కానుకనుక వదు వరులకు అందచేశారు.ఈపెళ్ళికానుకలో అమ్మవారు పసుపు కుంకుమ, బంగారు తాళి బొట్టు, వెండి మెట్టెలు, వధు వరులకు పట్టు వస్త్రములు, వెండి భాసికాలు, పెళ్లి కుమార్తెకు గాజులు, శ్రీ వారి ప్రసాదం లడ్డు వడ, గ్రీటింగ్ కార్డ్ ఎమ్మెల్యే పంపించారని దేవారెడ్డి తెలిపారు.చంద్రగిరి ని నియోజ కవర్గంలో ని పేద బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పెళ్లి కానుకలను అందించడం జరుగుతుందన్నారు జిల్లాలో ఎక్కడా లేని విధంగా చంద్రగిరి నియోజ కవర్గంలోని ఇలా జరుగుతోందని అగరాలు దేవా రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ యంపిపి వెంకటరత్నం, వైఎస్ఆర్సిపి నాయకులు పానేటి చంగల్రాయులు, కసాగోపాల్,నాగభూషణం,డిమునీంద్ర,నందకుమార్,ఎమ్మెల్యేకార్యాలయపిఆర్ఓమణికంఠ,లోకేస్‌రెడ్డిపాల్గొన్నారు

బైరెడ్డిపల్లిలో దివ్యాగుల దినోత్సవం

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి: మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి గ్రామంలో ఉన్నటువంటి భవిత సెంటర్ లో శనివారం అంతర్జాతీయ దివ్యాగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. భవిత సెంటర్ లో విద్యా,బుద్ధులు నేర్చుకొంటున్న 30 మంది పిల్లలకు పాటశాల ఆవరణంలో ఆటలు, పోటీలు నిర్వహించారు. ఈ ఆటల్లో మెరుగ్గా ప్రదర్శించిన వారికి ఎంపీపీ చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా లోపం గల పిల్లలకు అవసరమగు పరికరాలను అందజేశారు. వీల్ చెర్స్ 4,సి పి చెర్స్ 1,రోలేటెడ్ 4,చెవి పరికరాలు 2 ఇలా ప్రధానం చేశారు.అదేవిధంగా ఆటల్లో ప్రతిభను కనబరిచిన దివ్యాగులకు లంచ్ బాక్స్,పెన్స్,పెన్సిల్ వంటివి ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మొగసాల రెడ్డేప్ప మాట్లాడుతూ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబర్ 3 వ తేదీన నిర్వహించబడుతుంది.రాజకీయ,సామాజిక,ఆర్థిక ,సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలనులి లిప్రోత్సహించేలా ఈ దినోత్సవం ప్రయత్నిస్తుందని తెలిపారు. ఈ దినోత్సవాన్ని ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలు ప్రతి ఏటా జరుపుకొంటాయి. వికలాంగులకు సమాన అవకాశాలు,హక్కులు కలిపించి వారందరిని సమాజ అభివృద్ధిలో భాగం చేయాలనే లక్ష్యంతో 1976లో ఐక్యరాజ్యసమితి 1981 సంవత్స రాన్ని అంతర్జాతీయ వికలాంగుల సంవత్సరం గా ప్రకటించినదన్నారు.అలాగే1983 నుండి 1992 వరకులి ఐక్యరాజ్యసమితి వికలాంగుల దశాబ్దంగాలి ప్రకటించిందన్నారు.అన్ని రంగాల్లో ముందుకు వచ్చేలా కృషి చేయాలన్నారు. వారి పట్ల హేళన భావం లేకుండా అందరి పిల్లలాగానే చూడా లని స్థానిక ఎంపీడీఓ రాజేంద్రబాలజీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీపీ ల సంఘం అధ్యక్షులు రెడ్డేప్ప, మండల అభివృద్ధి అధికారి రాజేంద్రబాలజీ,మండల విద్యాశాఖ అధికారినీ సాయిలీలా,బైరెడ్డిపల్లి, కడప నత్తంఆలపల్లి సర్పంచులు, శేషే గౌడు,ఎం ఆర్ సి రామచంద్ర ,దివ్యాగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏడు గంగమ్మల జాతర గోడపత్రిక ఆవిష్కరించిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థాన చైర్మన్, ఈవో

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధాలయమైన ఏడు గంగమ్మ గుడి ద్వారా నిర్వహించి ఏడు గంగమ్మల జాతర మహెూత్సవము ఈనెల13 మరియు 14 వ తేదీలలో అంగరంగ వైభవంగా నిర్వ హించే ఏడు గంగమ్మల జాతర గోడపత్రికలను ఆలయంలోని శ్రీ మేధా గురుదక్షిణామూర్తి స్వామి వారి సన్నిధి వద్ద ఆవిష్కరించడం జరిగినది. ముందుగా వాటికి ఆలయ వేద పండితులు అర్చకులచే విశేష పూజలు జరిపి కర్పూర హారతులు సమర్పించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మరియు ఆలయ కార్యనిర్మాధికారి కే.వీ సాగర్ బాబు ఏడు గంగమ్మల జాతర కమిటీ అధ్యక్షులు మరియు సభ్యుల సమక్షంలో జాతరకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం అనుబంధమైన ఏడు గంగమ్మ గుడి జాతరను దేవస్థానం తరపున ఈ ఏడాది పందిళ్ళు, లైటింగ్, అరటిమాకులు, వేప ఆకులతో పాటూ మరిన్ని సౌకర్యాలు అందిస్తూ మరింత వైభవంగా నిర్వ హించుటకు అన్ని సన్నాహాలు సిద్ధం చేశామని, గౌరవ శాసనసభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు జాతర మరింత గొప్పగా జరిపించాలని తెలియజేశారాని, కావున ఈ సందర్భంగా దేవస్థానం తర పున గంగమ్మలకు అందజేయు సారె కార్యక్రమానికి పట్టణం నందు జాతర నిర్వహించు కమిటీ అధ్య క్షులు సభ్యులు మరియు పట్టణ ప్రజలు, భక్తులు అందరూ పెద్ద ఎత్తున విచ్చేసి విజయవంతంగా జాతరను నిర్వహించి ఆ తల్లి గంగమ్మ ఆశీస్సులు ఊరి ప్రజలందరూ పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏసి మల్లికార్జున ప్రసాద్ మరియు పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, రమప్రభ, మరియు పట్టణ ప్రముఖులు నందా నరసింహులు రాజు,భాస్కర్, న్యాయవాది లక్షిపతీ మరియు ఆలయ సిబ్బంది మరియు ప్రత్యేక ఆహ్వానితులు ఏడు గంగమ్మల జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ కార్డులు అందేది ఎన్నటికో..?

- కానరాని రోడ్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సంబంధిత గుర్తింపు కార్డులు

విశాలాంధ్ర - తిరుపతి : వాహన చోదకులకు అవసరమగు డ్రైవింగ్ లైసెన్స్ గుర్తింపు కార్డులు ఎన్నటికీ అందునో.... అని చిత్తూర్ పార్లమెంటరీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు సందేహం వ్యక్తం చేశారు. ఆయన రామచంద్రాపురం మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ రవాణా శాఖ అధికారులు వాహన చోదకులకు మొదట ఎల్.ఎల్.ఆర్ తరువాత 30 రోజులకు లైట్ లైసెన్స్, అనంతరం నిర్ణీత గడువుకు భారీ వాహనాల నడుపుటకు హెవీ లైసెన్స్ మంజూరు చేయటం అందరికీ తెలిసిందే అన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలకు, నాలుగు చక్రాల వాహనాలకు రిజిస్ట్రేషన్ అనంతరం ఆర్.సి అందించటం కూడా రోడ్డు రవాణా శాఖ అధికారులకు సంబంధించిందేనని తెలిపారు. వాహనాల కొనుగోలుదారులు ఆర్థిక సంస్థల నుంచి వాహనాల పైన రుణాలు పొంది వాహనాలను హైపరికేషన్ చేయటం వాటిని కూడా నమోదు చేయటం ఆర్టీఏ ల పరిధిలోకి వస్తుందని వివరించారు. వీటన్నిటికీ సంబంధించి ఆర్టీ.ఏ అందించు ఆర్.సి కార్డులు, పదిహేను సంవత్సరాల తరువాత పునరుద్ధరణకు (గ్రీన్) టాక్స్ చెల్లించిన వాహనాలకు ఈ సంవత్సరం జనవరి నుంచి సంబంధిత లబ్ధిదారులకు అన్ని రకాల డ్రైవింగ్,ఆర్.సి కార్డులు అందకపోవటం బాధాకరమని చెప్పారు.ప్రజల దగ్గర డబ్బులు కట్టించుకుని ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వీటన్నిటికీ సంబంధించి సుమారు 5 లక్షల వరకు, రాష్ట్రం మొత్తం మీద 13 జిల్లాల పరిధిలో 65 లక్షల గుర్తింపు కార్డులు రాష్ట్ర ట్రాన్స్ పోర్ట్ ల నుంచి రావలసి ఉన్నదని తెలియజేశారు. ఈ కార్డులు రాకపోవటంతో వాహనదారులు అధికారుల పరిశీలన సమయంలో జరిమానాలు కట్టుకోవలసిన పరిస్థితి ఏర్పడుతున్నదని చెప్పారు. అంతేకాక వాహనదారులు తమ వాహనాలను ఇతరులకు అమ్ముకోవడానికి తిరిగి ఆర్థిక సంస్థల నుంచి రుణాలు పొందటానికి వీలు కాకపోవటంతో ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. తాము డ్రైవింగ్ లైసెన్స్ కు, లైసెన్స్ రెన్యువల్ మరియు లైసెన్స్ ఎండార్స్మెంట్ , ఫ్రెష్ డ్రైవింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, మరియు ఇతర దేశాలకు వెళ్ళే వారికి ఇంటర్నేషనల్ డ్రైవింగ్ లైసెన్స్ కూడా తీసుకున్న వాళ్ళు తీవ్ర ఇబ్బందులు గురౌతున్నారు.అన్నిటికి 11 నెలలు గడుస్తున్న ,వాహనాల పైన రుణాలు తీరిపోయి నెలలు గడుస్తున్నా వాటికి సంబంధించిన కార్డులు తమకు లేకపోవడంతో తాము ఎన్నో సమస్యలకు గురవుతున్నామని పలువురు వాహనదారులు ఆవేదన చెందుతున్నారని ఆయన చెప్పారు .ఇప్పటికైనా రోడ్డు ట్రాన్స్ పోర్ట్ శాఖ అధికారులు స్పందించి డ్రైవింగ్ లైసెన్సులు, ద్విచక్ర నాలుగు చక్రాల వాహనాల రిజిస్టర్ సర్టిఫికెట్లు, హైపోతికేటెడ్ టెర్మినేషన్ ,హైపోతికేటెడ్ ఎండార్స్మెంట్, ట్రాన్స్ఫర్ ఆఫ్ ఓనర్ షిప్, హైపోతికేటెడ్ రద్దు కార్డులు, భారీ వాహనాల డ్రైవింగ్ కు సంబంధించిన బ్యాడ్జీలు తదితర కార్డులను వాహనదారులకు వెంటనే పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని తెలుగుదేశం పార్టీ తరపున చినబాబు డిమాండ్ చేశారు.విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి కోరా హరిప్రసాద్,మండల కార్యదర్శి గిరి, ధనుంజయ రెడ్డి, మాజీ సర్పంచ్ రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ గవర్నర్ తమిళిసై

విశాలాంధ్ర - తిరుమల : తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గవర్నరుకు ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి సంప్రదా యబ ద్ధంగా స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులం వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో శ్రీవారి తీర్థప్రసాదాలు, డైరీ, క్యాలెండర్ అందజేశారు. ఈ సందర్భంగా రాత్రి నుండి కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తులకు ఉద యం త్వరగా స్వామివారి దర్శనం కల్పించేందుకు బ్రేక్ దర్శన సమయాన్ని మార్పు చేశామని గవర్నరుకు ఈఓ వివరిం చారు. టిటిడి నిర్ణయం చాలా బాగుందని, అందుబాటులోకి వచ్చిన అదనపు సమయంలో ఎక్కువ మంది సామాన్య భక్తులు శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉందని గవర్నర్ ప్రశంసించారు.

వర్షాకాలం జాగ్రత్తలతో ఇళ్ల నిర్మాణాలు చేపట్టండి

- కమిషనర్ అనుపమ అంజలి

విశాలాంధ్ర - తిరుపతి : వర్షాకాలం కనుక ముందు జాగ్రత్తలు తీసుకొని జగనన్న ఇళ్ళ నిర్మాణాలను చేపట్టాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. తిరుపతి అర్బన్ లబ్ధిదారులకు రేణిగుంట మండలం జీ పాళ్యాం వద్ద నిర్మిస్తున్న జగనన్న ఇళ్ళ నిర్మాణ పనులను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి శనివారం పరిశీలిం చారు. ప్రభుత్వం అన్ని అర్హతులు పరిశీలించి సొంత ఇళ్ళు లేని లబ్ధిదారులను ఎంపిక చేసి కట్టిస్తున్న ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా సకాలంలో పూర్తి చేయాలని కమిషనర్ అన్నారు. ఈ నెల 21వ తేది రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఇళ్ళ స్థలాల్లో మొదటి దశలో పూర్తి చేసిన ఇళ్ళ గృహ ప్రవేశాలు జరుగుతాయని గుర్తు చేస్తూ వీలైనంత వేగంగా మొదటి దశ గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా సకాలంలో ఇళ్ళ నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులను గృహ ప్రవేశాలు చేయించేందుకు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్, హౌసింగ్ అధికారులకు తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, హౌసింగ్ డిఈ బాలాజీ, అమ్నెటి సెక్రటరీలు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి: జనసేన

విశాలాంధ్ర - గూడూరు : నూతనంగా ఎంపికైన జనసేన పార్టీ గూడూరు పట్టణ కమిటీ కార్యవ ర్గం పట్టణంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ సూచించారు. గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం 24 మందితో కూడిన పట్టణ కార్యవర్గాన్ని పార్టీ ఆదేశాల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి ఆమోదంతో పట్టణ అధ్యక్షులు పెద్దిశెట్టి ఇంద్రవర్ధన్ నియమించారు. ఈ సందర్భంగా గూడూరు పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షుడు తీగల చంద్రశేఖర్ నూతన పట్టణ కమిటీ సభ్యులను అభినందించి మీడియాతో మాట్లాడారు. జనసేన పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు పట్టణంలో పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా పోరాటాలు చేయాలని సూచించారు. అనంతరం పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ పట్టణ కమిటీ కార్యవర్గం సభ్యులకు సంబంధించిన నియామక పత్రాలను అందచేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు విజయ్, ఇమ్రాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శులు నాగార్జున, విష్ణు వర్ధన్, వంశీకృష్ణ, రామ సాయి, కార్యదర్శులు రఘు, సనత్, దారకుమార్, శంకర్, కిషన్, సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో గడపగడపకూ మన ప్రభుత్వం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు సమీపంలోని చెన్నూరు గ్రామంలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు చెన్నూరు -2 గ్రామ సచివాలయ పరిధిలో హరిజన వాడ -1, రామలింగయ్య కాలనీ, హాస్టల్ సెంటర్, హరిజన వాడ-2, సినిమా హల్ సెంటర్, పడేలు బాయి సెంటర్, ముస్లిం పాలెం ప్రాంతాలలోని పర్యటించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హరిజన వాడ -1 లోని ప్రజలు తమ గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న స్మశానానికి వెళ్ళదానికి దారి ఏర్పాటు చేయాలని, వర్షా కాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. సమస్య పరిష్కారం చేసేవిధంగా తగు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.అలాగే జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుండి హైస్కూల్ రోడ్డు, హరిజన వాడ-1, జగనన్న లేఅవుట్ కు శెళ్లు 11 కేవీ విద్యుత్ తీగలు ఇళ్ల మీదకు రావడంతో స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యను మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ తో మాట్లాడి ఇళ్ల మీద కరెంట్ వేర్లు లేకుండా చూడాలని సూచించడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ముస్లిం పాలెంలోని ప్రజలు తమకు షాదిమంజిల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. దీనికి ఎమ్మెల్యే అనుకూలంగా స్పందించారు. చెన్నూరు ముస్లింలకు షాదీమంజిల్ నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయినాథ్, వైసీపీ నాయకులు ముప్పాళ్ల చంద్ర మోహన్ రెడ్డి, శ్రీకిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఇందుకూరు జనార్ధన్ రెడ్డి, గూడూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, సనత్ కుమార్, రాజేష్, శంకరయ్య, దేగపూడి కృష్ణా రెడ్డి, గోపాల్ యాదవ్, మహేంద్ర, వెంకటేశ్వర్లు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలి..

...... ఏర్పేడు పోలీసులకు సూచనలిచ్చిన అనంతపురం డిఐజి .....

విశాలాంధ్ర - ఏర్పేడు : ఇసుక ,మట్కా ,పేకాట, క్రికెట్ బెట్టింగ్ ,తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి పటిష్ట చర్యలు తీసుకోవాలని అనంతపురం డిఐజి రవి ప్రకాష్ ఐపిఎస్ ఏర్పేడు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు..ఆకస్మిక తనిఖీలో భాగంగా తిరుపతి జిల్లాలోని ఏర్పేడు పోలీసు స్టేషన్ ను శనివారం అనంతపురం రేంజ్ డి.ఐ.జి ఎం.రవిప్రకాష్ ఆకస్మిక తనిఖీ చేశారు.. ఈ సందర్భంగా ఆయన పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఏర్పేడు మండలంలో గతంలో జరిగిన ఓ గుర్తు తెలియని వ్యక్తి హత్య కేసు ఛేదించాలని... దీనికోసం స్పెషల్ టీంను ఏర్పాటు చేసి త్వరితగతిన పూర్తీ చేయాలని ఆదేశించారు.దీంతోపాటు బాలుడి మృతిపై(కల్పబుల్ హెూమిసైడ్) త్వరితగతిన ఎవిడెన్స్ సేకరించడం మరియు తదుపరి చేపట్టాల్సిన యావత్తు ప్రక్రియ పూర్తీ చేయాలన్నారు. ఈ స్టేషన్ పరిధిలో 40 పంచాయతీలు ఉన్నాయనీ అందులో 124 గ్రామాల్లో క్రైం అగనెస్ట్ ఉమెన్ నేరాలు, ఫోక్సో కేసులు, మహిళ్ళారక్షణ చట్టాలు మరియు సైబర్ నేరాలు, లోన్ యాప్స్ పై గ్రామ/వార్డు సచివాలయ పోలీసులను సమన్వయం చేసుకుని అవగాహన తీసుకొచ్చి అడ్డుకట్ట వేయాలన్నారు.ల్యాండ్ డిస్ప్యూట్స్ వల్ల జరిగే నేరాలు తీవ్ర రూపం దాల్చకుండా ఆదిలోనే తుంచేయాలనీ సూచించారు.ఈ ఏడాది ఏర్పేడు మండలంలో 43 రోడ్డు ప్రమాదాలు జరిగాయనీ ఇందులో 17 ఫ్యాటల్ రోడ్డు యాక్సిడెంట్లు జరిగి 17 మంది మృతి చెందారనీ చెప్పారు. ఈనేపథ్యంలో డిశంబర్ నెల మొత్తంగా రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలనీ సూచించారు. ఫ్యాటల్ రోడ్డు యాక్సిడెంట్లు తగ్గించి బ్లాక్ స్పాట్స్ సందర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.అలాగే ఇసుక, మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ , తదితర అసాంఘిక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలు తీసుకోవాలనీ మరి మరి సూచించారు . ఈ కార్యక్రమంలో రేణిగుంట డిఎస్పి రామచంద్ర ,ఏర్పేడు సిఐ శ్రీహరి ,ఎస్సై రఫీ ,ఏఎస్ఐ ఉష ,హెడ్ కానిస్టేబుల్ రమేష్‌బాబు, పోలీస్ సిబ్బంది సుమన్, ఢిల్లీ బాబు, కార్తీక్, మనీ ,ముని కుమార్ ఉన్నారు...

ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు: వైసిపి లీగల్ సెల్

విశాలాంధ్ర - తిరుపతి క్రైమ్: తిరుపతి కోర్టు ప్రాంగణంలో 20 అడుగుల రోడ్డును నలభై అడుగుల చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి, నగర ఉపమేయర్ అభినయ రెడ్డి , మేయర్ డాక్టర్ శిరీష , కమిషనర్ అనుపమ అంజలి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపి లీగల్ సెల్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి , దొరబాబు , విజయ్ కుమార్ రెడ్డి తదితరులు వెల్లడించారు. స్థానిక తిరుపతి ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాము ప్రతిరోజు టిటిడి కోదండ రామయ్య హై స్కూల్ , ఖజానా ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు వెడల్పు చేయమని ప్రజాప్రతిథులను కోరగా వారు ఓ వారంలో రోడ్డును 40 ఫీట్ వెడల్పు చేసే ప్లాన్ అమలు పరుస్తామని హామీ ఇచ్చారని ఆశాభావం వ్యక్తం చేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

4వ మహాసభలకు తరలిరండి

- మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జే.రామచంద్రయ్య

మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పుంగనూరు మున్సిపాలిటీ వద్ద గోడ పత్రికలు విడుదల!

విశాలాంధ్ర - పుంగనూరు: ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) రాష్ట్ర 4 వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కార్మికులు శనివారం రోజున గోడపత్రిక విడుదల చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు జే. రామచంద్రయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మున్సిపల్ కార్మికులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు పర్మినెంట్ కార్మికుల, కాంట్రాక్ట్ కార్మికుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పర్మనెంట్ చేయాలని, పీ ఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు.సిపిఐ

చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్.నాగరాజు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల వలన కార్మిక వర్గానికి తీవ్ర నష్టం జరుగు తున్నదని విమర్శించారు. కార్మికులు ప్రాణ త్యాగాలుచేసి సాధించుకున్న చట్టాన్ని కూడా కాలరా యడానికి కుట్రలు చేస్తున్నదని ప్రభుత్వాలపై విరుచుకు పడ్డారు. కార్మికుల సమస్యలను పరిష్కరిం చడం లో రాష్ట్ర ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రామమూర్తి, పుంగనూరు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగయ్య, రెడ్డిశేఖర్, సుమన్, నారాయణ, శంకర్, ఈశ్వరమ్మ,నాగమ్మ,చంద్ర,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకి అన్నివిధాల సహాయ సహకారాలు అందిస్తాం :ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - కుప్పం: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం కుప్పం మున్సిపాలిటీలో దివ్యంగులకు సైకిళ్లు, హీరింగ్ మిషన్, వాక్ సపోర్టింగ్ వీల్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా కుప్పం ఇంచార్జ్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ కే ఆర్ జే భరత్, కుప్పం మున్సిపల్ చైర్మన్ డా.సుధీర్ హాజరయ్యారు. పిల్లలకు ఆట పోటీల్లో ప్రతిభ కనిపించిన వికలాంగులకు బహుమతులు అందజేశారు. అదేవిధంగా కొంతమంది దివ్యంగులు అయిన పిల్లలకు ట్రై సైకిళ్లు, హీరింగ్ మిషన్, వాక్ సపోర్టింగ్ వీల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ ప్రతిభావంతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించడానికి ప్రభుత్వ పరంగా గాని తమ వంతు గాని అందించడానికి నేను నాతోటి నాయకులందరూ ముందుంటారు అని తెలిపారు. కార్యక్రమంలో కుప్పం ఎంపీపీ అశ్విని , గుడిపల్లి ఎంపీపీ వరలక్ష్మి , కుమరేషన్, వార్డ్ కౌన్సిలర్ నాగరాజు ,ఏఎంసీ మాజీ డైరెక్టర్ బాబు, మురళి ,సర్పంచ్ సంపత్ ,భవిత స్కూల్ టీచర్లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర- పలమనేరు :డిసెంబర్ 7, 8 వ తేదీల్లో ఒంగోలులో జరిగే ఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ 4 వమహాసభలు జయప్రదం చేయాలని కోరుతూపలమనేరు మున్సిపాలిటీ వద్ద గోడ పత్రికలు విడుదల చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) రాష్ట్ర 4 వ మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ పలమనేరు మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కార్మికులు గోడపత్రిక విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మద్దెల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ...మున్సివల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా మున్సివల్ కార్మికులకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు ప్రాణ త్యాగాలు చేసిసాధించుకున్న చట్టాన్ని కూడా కాలరాయడానికికుట్ర లు చేస్తున్నదని దుయ్య బెటరు. కార్మికుల సమస్యలను వరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బుర్ర మంజునాథ బాబు, ఏ గుర్రప్ప, పలమనేరు మున్సిపాలిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు,సూరి,మురళి,రామచంద్రయ్య, లక్ష్మమ్మ , రెడ్డమ్మ ,సుబ్బమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం: డాక్టర్

విశాలాంధ్ర- పలమనేరు : స్థానిక భవితా కేంద్రంలో శనివారం ఘనంగా వికలాంగుల దినోత్సవం ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిం చడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ...పిల్లలకు వచ్చే మానసిక శరీర భాగాల లోపల గురించి తెలిపారు. కొన్ని అంగవైకల్యాలను పుట్టక మునుపే స్కానింగ్ ద్వారా తెలుసుకోవచ్చును. మానసిక వికలాం గులను జెనిటిక్ పరీక్షలు ద్వారా పుట్టినప్పుడు బిడ్డకు పరీక్షల ద్వారా కనుక్కొని వీటికి తొందరగా గుర్తించి దానికి చికిత్సలు ఇవ్వడం ద్వారా మెరుగైన ఫలితాలు ఇవ్వవచ్చును.అనంతరం వినికిడి లోపంగల పిల్లలకు వినికిడి యంత్రాలు పంపిణీ చేశారు. అంగవైకల్యం గలవారికి సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎముకల,ఆర్థోపెటిక్ డాక్టర్ లోకేష్, ఎంఈఓ లీలారాణి,అజయ్ కుమార్ రెడ్డి, ఏ ఎల్ ఎస్ ఓ ఉర్దూ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసులు,తదితరులు పాల్గొన్నారు.

సముద్ర పల్లి గ్రామంలో పుస్తక నిక్షేప కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర- పలమనేరు : చిత్తూరు జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ నైనారు మధుబాల ఆదేశాల మేరకు సముద్ర పల్లి గ్రామంలో పుస్తక నిక్షేప కేంద్రాన్ని మంజూరు చేయడం జరిగింది. శనివారం సముద్రపల్లి గ్రామపంచాయతీ నందు పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ తిరుమలేష్ నాయుడు జడ్పిటిసిమల్లిక రంగనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... విజ్ఞానాన్ని గ్రామాలకు కూడా పెంపొందించాలనే లక్ష్యంతోనే ఈ పుస్తక నిక్షేమ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని ప్రతి ఒక్క విద్యార్థి విద్యార్థులు పుర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలమనేరు గ్రంథాల అధికారి హేమ కుమార్ పుస్తక నిక్షిప్త కేంద్ర సహాయకులు హరినాథ, సంక్షేమ విద్య సహాయకులు మురళీ నాథ్, పంచాయతీ కార్యదర్శి రామ్ రాజ, పుర ప్రజలు పాల్గొన్నారు.

అంగవైకల్యం మనిషికి మాత్రమే మనుసుకు కాదు

విశాలాంధ్ర - కార్వేటినగరం: అంగ వైకల్యం అనేది మనిషికి మాత్రమే మనస్సు కాదని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. శని వారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో నిర్వహించిన జాతీయ ప్రత్యేక ప్రతిభా వంతుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీపీ మాట్లాడుతూ మనసుకు కాదని అన్నారు. అలాగే ప్రభుత్వం భవితా కేంద్రాల నుంచి అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భవిత కేంద్రంలో జరిగే అన్ని థెరఫీలను వికలాంగ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం. ఎంపీడీవొ మాట్లాడుతూ అంగ వైకల్యం ఉన్న విద్యార్థులను చూకన భావంగా చూడ కూడదని, వారిని ఆప్యాయంగా ఆదరించాలని అన్నారు. ప్రత్యేక ప్రతిభా వంతుల్లో దాగి ఉన్న ప్రతిదను వెలికి తీసినట్లయితే వారు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకుంటారని పేర్కొన్నారు. అనంతరం సహిత ఉపాధ్యాయరాలు సింధూజ మాట్లాడుతూ ఫిజియోచేరపీ ద్వారా విద్యార్థులు కోలుకుంటున్నారని, ప్రతి ఒక్కరూ భవిత కేంద్రంలో చేయించే వ్యాయామును ఇంటి వద్ద కూడా తల్లిదండ్రులు చేయించడం వల్ల త్వరగా కోలుకుని అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో భాగంగా విద్యార్థులకు అవసరమయ్యే హియరింగ్ మిషన్లు, వీల్ చైర్స్ పంపిణీ చేశారు. అదే విధంగా భవిత కేంద్రంలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎంపీపీ చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ ధనంజయపధ్య ఏఈ: నాగభూషణం, ఉర్దూ పాఠశాల హెచ్ఎం షాధియా సర్వేగం, సహిత,ఉపాధ్యాయురాలు సింధూజ, పలువురు పాల్గొన్నారు.

విద్యార్థి ప్రతిభకు పట్టం

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ: 12 వ అంతర్జాతీయ సుస్థిర వ్యర్థాల నిర్వహణా కార్యక్ర మం శనివారం తిరుపతి నగరంలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో గల సెనేట్ హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లాలోని 20 ప్రభుత్వ పాఠశాలల నుండి వ్యర్థ పదార్థాల ఉపయోగంపై సంబంధిత సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాల ప్రదర్శన నిర్వహించారు. అందులో భాగంగా మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు వాణి పర్యవేక్షణలో పదవ తరగతి విద్యార్థి స్పందన తయారుచేసిన ప్రయోగం పది ఉత్తమ ప్రాజెక్టుల్లో ఒకటిగా ఎంపికకావడం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు ప్రొఫెసర్ వరదరాజన్ చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రం, జ్ఞాపిక అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆప్ కాస్ట్ ప్రతినిధులు ధనంజయ సారధి, కోదండఫాణి లు హాజరైనారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య మరియు ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

గ్యార్మే పండుగలో పాల్గొన్న మహతి ఫౌండేషన్ చేర్మెన్ నాగరాజు,టీడీపీ అధ్యక్షులు కిషోర్ గౌడు

విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని బైరెడ్డిపల్లి గ్రామంలో ప్రతి ఏటా అత్యంత పవిత్రంగా ముస్లిం సోదరులు నిర్వహించే గ్యార్మే పండుగను తిలకించడానికి మహతి ఫౌండేషన్ చేర్మెన్ నాగరాజు,మండల టీడీపీ అధ్యక్షులు కిషోర్ గౌడు, పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువనచంద్ర గౌడు,అరుణ్ పాల్గొని అల్లా ఆశీస్సులు పొందారు. ముస్లిం సోదరులను అలింగనం చేసుకొని సోదర భావంతో మంచి చెడులపై చర్చించుకొన్నారు.

ట్రాక్టర్ బోల్తా రైతు దుర్మరణం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని కాలేపల్లి గ్రామంలో శనివారం ట్రాక్టర్ తో పొలము దున్ను తుండగా ట్రాక్టర్ బోల్తా పడి మోహన రెడ్డి 44 అనే రైతు అక్కడికక్కడే మృతి చెందారు దీంతో గమనించిన స్థానికులు వెంటనే ట్రాక్టర్ కింద ఉన్న మోహన్ రెడ్డిని బయటికి తీసి చూసేసరికి అప్పటికే రైతు మరణించడంతో గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు కు స్థానిక పోలీసులకు సమాచారమిచ్చారు.

నిరుపేదల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే

జగనన్న కాలనీ లబ్దిదారులకు రూ.5లక్షలు మంజూరుచేయాలి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్. నాగరాజు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాయకత్వం శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని, జి. డి నెల్లూరు మండలంలో ని నల్లరాడల్ల పల్లె గ్రామంలో ప్రభుత్వ నిర్మిస్తున్న జగనన్న కాలనీ ని నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి. మార్ కొండయ్య నాయకత్వంలో సిపిఐ బృందం జగనన్న కాలనీ పరిశీలించడం జరిగింది జగనన్న కాలనీలో నిర్మిస్తున్న లబ్ధిదారులతో ప్రత్యక్షంగా అందరితో సిపిఐ నాయకులు మాట్లాడి వారి కష్టాలను, ఇబ్బందులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంచి ఆశయం తోనే ఇవ్వడానికి ముందుకు రావడం మంచిదేనన్నారు కానీ ప్రభుత్వాలుస్తున్న లక్ష్యా 80000 రూపాయలు సరిపోవడంలేదని లబ్ధిదారులందరూ ఇల్లు కట్టుకున్న లేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు . ప్రస్తుతం సిమెంటు ధరలు ,కమ్మిల ధరలు , ఇసుక, మేస్త్రి, కూలీల పెరగడంతో ప్రభుత్వం ఇస్తున్న లక్ష 80000 రూపాయలు లో సిమెంట్ 30 వేల రూపాయలు ఖర్చు అయితే మిగతా 1,50,000 కడగాలకు కూలీలకు కూడా సరిపోకపోవడంతో లబ్ధిదారులు అప్పులు చేసి మదన పడుతున్నారని అన్నారు అధికారులు ఏమో త్వర త్వరగా పని పూర్తి చేయాలని చెబుతున్నారు అప్పులు కూడా పుట్టక ఇల్లు నిర్మాణాలు చేపట్టలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు కొంతమంది అయితే కడగాలు కూడా వేయలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రికి నిరుపేదల పట్ల నిజమైన చిత్త శుద్ధి ఉంటే ప్రతి లబ్ధిదారులకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై 5 వ తారీఖు నుండి 10వ తారీఖు వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పి. మార్ కొండయ్య, గంగాధర్ నెల్లూరు మండల నాయకులు ఏ. జయరాం మొదలి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసరి చంద్ర , పి.రఘు ,గంగాధర్ నెల్లూరు మండల నాయకులు %ఎ%.మోహన్ బాబు , వి. లోకయ్య, ఏ.హేమాద్రి, వై. రాజా, పి.రాజేష్ , ఎం రామమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువతకు దిశా నిర్దేశం

- ఎమ్మెల్యే ఎంఎస్ బాబు

విశాలాంధ్ర - ఐరాల : ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువతకు నిరంతర సహాయ కారిగా ఉండే ఉన్నత ప్రమాణాలతో ఉన్న శ్యాం ప్రసాద్ రెడ్డి ని గెలిపించేందుకు కృషి చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. ఎమ్మెల్యే కార్యాలయం నందు శుక్రవారం పూతలపట్టు నియోజకవర్గం యువజన విభాగం ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో వైయస్సార్ పార్టీ యువజన విభాగం పార్టీని బలోపేతం చేసే విధంగా, యువతీ యువకులకు ఎటువంటి సమస్యలు ఉన్న పార్టీ యూత్ కన్వీనర్లు పరిష్కరించే విధంగా దిశా నిర్దేశించడం జరిగింది. ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు మాట్లాడుతూ మండలాలలో గ్రామస్థాయి నుంచి యువకులను వైఎస్ఆర్సిపి పార్టీకి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు, అలాగే జరగబోవు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్స్ లో గడపగడపకు వెళ్లి వైఎస్ఆర్సిపి పార్టీ అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డి తరఫున ప్రచారం చేసి ఆయ నను అఖండ మెజారిటీతో గెలిపించే విధంగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ హరీష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కన్వీనర్ సాయిరెడ్డి , ఐరాల మండల యూత్ కన్వీనర్ భార్గవ్ రెడ్డి, ఐరాల మండల సేవాదళ్ కన్వీనర్ బ్రహ్మ తేజ పాల్గొన్నారు.

చిత్తూరులో విశాలాంధ్ర సంచార వాహనం

- ప్రారంభించిన ఒన్ టౌన్ ఎస్.ఐ.రమేష్ బాబు

విశాలాంధ్ర - చిత్తూరు:విశాలాంధ్ర సాహితీ సంస్థ ప్రచురణలు పాఠకుల వద్దకు తీసుకు వెళ్లాలనే ఆశయంతో సంచార వాహనం సంస్థ ఏర్పాటు చేసిందని వాహన ఇన్ చార్జీ వెంకటాద్రి పేర్కొన్నారు. శనివారం ఈ వాహనాన్ని ఒన్ టౌన్ ఎస్ ఐ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ రమేష్ బాబు మాట్లాడుతూ పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు, పుస్తక అభిమానులకు, చిన్నారులకు అవసరమైన అన్ని పుస్తకాలు సంచార వాహనంలో ఏర్పాటు చేశారని పుస్తక అభిమానులు ఆదరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సి పి ఐ నగర కార్యదర్శి గోపీనాథ్, ఏ ఐ టి యు సి నగర అధ్యక్షులు సత్యమూర్తి, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు దాసరి చంద్ర, డి హెచ్ పీ ఎస్ నాయకులు రఘు లు మాట్లాడుతూ విశాలాంధ్ర సంచార వాహనంలో అన్ని వర్గాల ప్రజలకు ఉప యోగ పడే పుస్తకాలు లభిస్తాయని తెలిపారు. చిత్తూరు నగర పరిధిలోని విద్యార్థులు, ప్రజలు, మేధావులు విశాలాంధ్ర పుస్తకాలను కొని ఆదరించాలని కోరారు. వెంకటాద్రి మాట్లాడుతూ విశాలాంధ్ర సంచార వాహనం చిత్తూరు గాంధీ బొమ్మ సర్కిల్లో 3 రోజుల పాటు వుంటుందని, ఈ ప్రదర్శనలో పిల్లల పుస్తకాలు, గ్రామర్, సైన్స్, ఆధ్యాత్మిక పుస్తకాలు, పర్సనాలిటీ డెవలప్మెంట్, ప్రముఖ రచయితల పుస్తకాలు, నవలలు తెలుగు, ఇంగ్లీష్‌లలో లభించునన్నారు. ఈ కార్య క్రమంలో స్టాఫ్ శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

విశాలాంధ్ర - చౌడేపల్లె : విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని శిరిడి సాయి విజయవాణి ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ పీఈటీ బసవరాజ పేర్కొన్నారు.శనివారం పాఠశాల నందు ధ్యాన్ చంద్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశం వివిధ క్రీడల్లో ప్రథం స్థానంలో ఉందన్నారు.దేశంలో ఎంతోమంది క్రీడాకారులు తమ ప్రతిభతో ప్రపంచ రికార్డులు నెలకొల్పారని కొనియాడారు.ఇకపోతే ధ్యాన్ చంద్ భారత హాకీకి ఊపిరి పోశారన్నారు. అదేవిధంగా హాకీలో భారత జట్టుకు ప్రపంచ కప్ ను అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.విద్యార్థులు విద్యతోపాటు తమకిష్టమైన క్రీడని ఎంచుకుని,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

రేపు సర్పంచ్, ఎంపీటీసీలకు శిక్షణ

విశాలాంధ్ర - కార్వేటినగరం: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల స్థాయిలో సర్పంచ్, ఎంపీటీసీలతో పాటు అధికారులకు ఒక్క రోజు శిక్షణ ఉంటుందని ఎంపీడీవో మోహన మురళీ తెలిపారు. శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపీడీవొ మాట్లాడుతూ మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో 5వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 5.30 గంటల వరకు సర్పంచ్ లు, ఎంపీటీసీలతో పాటు మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ. విధిగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

టిడిపితోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర - పుంగనూరు: తెలుగుదేశం పార్టీ పట్టణ మరియు మండల నాయకులు కార్యకర్తలు శనివారం రోజున నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకుఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని మండలంలోని కుమ్మర నత్తం పంచాయతీ పరిధిలో ఉన్న పిచ్చి గుండ్లపల్లి కపాడ మిట్టపల్లి గ్రామాల్లో నిర్వహించడం జరిగింది ఇంటింటా తిరిగి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర బిసి కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీకాంత్ మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ బడుగు బలహీన వర్గాలపై దాడులు ప్రేరేపించడం జరిగిందని మరీ ముఖ్యంగా రాష్ట్ర రాజధాని కట్టే శక్తి లేక మూడు రాజధానుల నినాదంతో ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన సాగిస్తున్నదని పేర్కొన్నారు ప్రజా వ్యతిరేక విధానాలతో ఎంతో అభివృద్ధిలో ఉన్న రాష్ట్రం వెనుకబడి పోవడం జరి గిందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ కు జీవనాడిగా ఉన్న పోలవరాన్ని రివర్స్ టెండరింగ్ పేరుతో నాశనం చేయడం జరిగిందన్నారు. మా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రాజధాని నిర్మాణం కొరకు లీటర్ పెట్రోల్ పై రెండు రూపాయలు పన్ను పెంచితే నానా గగ్గోలు చేసిన వైయస్సార్ పార్టీ ప్రభుత్వం ఇప్పుడు ఏకంగా ఒక లీటర్ పై పక్కా రాష్ట్రం తో పోలిస్తే ఏడు రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నదని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తప్పనిసరిగా 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు బాలాజీ రాయల్ రాజంపేట పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం రాజు సామాజికవేత్త మైనార్టీ నాయ కులు నాయకులు సివిరెడ్డి మాధవరెడ్డి ప్రసాద్ స్వామి హేమంత్ రామయ్య రమణ రెడ్డప్ప యాదవ్ రమేష్ మోహన్ రెడ్డి సద్దాం నూరుల్లా షామీర్ తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహనరెడ్డి పాలనలో ఇదేం కర్మ : మాజీ మంత్రి



విశాలాంధ్ర -బైరెడ్డిపల్లి : మండలం లోని బేలుపల్లి పంచాయతీలో ఇదేం కర్మ అనే కార్యక్రమం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమైంది మండల అధ్యక్షులు బి.కిషోర్ గౌడ్, కార్యకర్తలు మంత్రితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ స్వాతం త్ర్యం వచ్చినప్పటి నుండి యావత్ ప్రజానీకం ఇదేం ఖర్మ రా అనే పదజాలం ఎప్పుడో సమయం సందర్భం,బట్టి నోటి వాక్యం రావడం జరుగుతుంది......కానీ ఈ జగన్మోహన్ రెడ్డి పాల నలో నిత్యం మన రాష్టానికి ఇదేం ఖర్మ అనే ధోరణి అను నిత్యం చెప్పాల్సిన పరిస్థితి ఆంధ్ర రాష్టంలో నెలకొన్నదని ప్రసం గించారు.పట్నపల్లి కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేసి ఈ కార్యక్రమం ప్రారంబి ంచారు.ప్రజలు వారమంతా కష్టపడి,ఒక్కరోజు నెమ్మదిగా తినాలి అంటే ఈరోజుల్లో కష్టతరం..... ఎందు కంటే నూనె,పప్పు,పెట్రోల్,డిసెల్,విద్యుత్ చార్జీలు,కొత్తగా మోటార్ పంపులకు మీటర్లు ఇలా ఒక్కటి కాదు....ఈ విధ్వంస పాలనలో ఎన్నో తిప్పలు పడాల్సిన పరిస్థితి నెలకొందని హేద్దేవా చేశారు. బేలుపల్లి గ్రామ పంచాయతీలో రోడ్డు నిర్మాణం చేపట్టాలని గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో సంకల్పంతో 75 లక్షలు మంజూరు చేసి శిలాఫలకంకు టెంకాయి కొట్టా..... ప్రభుత్వం మారిన వెంటనే పనులు మూల పడ్డాయని అన్నారు.మద్యంను అరికడుతామని పాద యాత్ర లో బీరాలు పలికిన జగన్మోహన్ రెడ్డి ..ఈ రోజు స్వంత మద్యం ఫ్యాక్టరీలను పెట్టి రాష్టానికి జె.బ్రాండ్స్ పంపిణీ చేస్తున్న తరుణం జరుగు తుందన్నారు.ఎంపీ స్థానాలను గెలిపించండి కేంద్రంలో ఎవరున్న సరే మెడలు వంచి ప్రత్యేక హెూదా తీ సుకొస్తామన్న జగన్ రెడ్డి......స్పెషల్ స్టేటస్ బ్రాండ్ గల మద్యం ను తీసుచ్చారన్నారు.గడిచిన మూడు న్నర సంవత్సరంలో ఈ ప్రభుత్వం చేస్తున్నది విధ్వంస పాలన తప్ప మరొకటి లేదు.ప్రజలు పట్టం కట్టినప్పటి నుండి ప్రజా వేదిక కూల్చడం తో మొదలు పెట్టి ఈరోజు గ్రామ స్థాయిలో విస్తరణ పేరుతో పేదోడి ఇంటిని కూల్చే స్థాయికి దిగజారడం సిగ్గుగా ఉన్నదన్నారు.గ్రామాల్లో సభా వేదికను ఏర్పటు దిశగా ప్రజలకు ఈ ప్రభుత్వం ముడన్నర సంవత్సరంలో ఏమి చేసిందని కరపత్రాలతో కళ్ళు తెరిపిస్తున్నారు.

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలి: ఎంఎల్సీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలో ఉన్న అర్హులైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్న ఇంటి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని చిత్తూరు ఎంఎల్సీ భరత్ అన్నారు శనివారం ఎంపిపి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చిత్తూరు ఎంఎల్సీ భరత్ మాట్లాడుతూ మండల పరిధిలోని రెవెన్యూ శాఖ కు సంబంధించిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు అదేవిధంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు మండలంలో ఉపాధి కూలీలకు పనులు కల్పించాలన్నారు. కూలీలు వలసలు పోకుండా నివారించే దిశగా చూడాలని కోరారు.కార్యక్రమంలో జడ్పిటిసి నితిన్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు బాబు రెడ్డి, మండల కో కన్వీనర్ చంద్రారెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి, వివిధ పంచాయతీ ల సర్పంచ్ లు ఎంపీటీసీ లు కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా, ఎస్ ఐ ఉమామహేశ్వర్ రెడ్డి, ఇన్చార్జిత హసిల్దార్ సురేష్ బాబు,మండలఅభివృద్ధిఅధికారిరాధాకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

ఏకాంబరం కుటుంబాన్ని విధాల ఆదుకుంటాం

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: టిడిపి దళిత నాయకుడు ఏకాంబరం కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. పులిచెర్ల మండలం కమ్మ పల్లె పంచాయతీ దిన్నె దళితవాడకు చెందిన ఏకాంబరం శుక్రవారం రాత్రి ప్రమాదవ శాత్తు మృతి చెందడంతో శనివారం చల్లా రామచంద్రారెడ్డి ఏకాంబరం భౌతికయానికి టిడిపి జెండాను కప్పి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల పరిధిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఏకాంబరం భౌతికయానికి నివాళులర్పించారు.

యాజమాన్య పద్ధతులతో పాటు సస్య రక్షణ చర్యలు చేపడితేనే మామిడి అధిక దిగుబడి సాధ్యం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మామిడి సాగు రైతులు యాజమాన్య పద్ధతులతో పాటు సస్యరక్షణ చర్యలు చేపడితేనే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని శాస్త్రవేత్త సుందర్ రాజ్ అన్నారు. శనివారం ఏరిస్ కంపెనీ భాగస్వామ్యంతో రామానాయుడు పల్లె వద్ద ఏర్పాటుచేసిన రైతులతో అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మామిడి ఉత్పత్తిలో చిత్తూరు జిల్లాకు అధిక ప్రాధాన్యత ఉన్నదని అయితే సస్యరక్షణ పద్ధతులు సక్రమంగా పాటించకపోతే నాణ్యమైన పంట దిగుబడి సాధ్యం కాదని మామిడి సీజన్లో రైతులకు ఎదురయ్యే వివిధ రకాల చీడపీడల నివారణ కోసం రైతులు పాటించాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏరిస్ కంపెనీ రీజనల్ మేనేజర్ మాధవ్ జోనల్ మేనేజర్ రత్తయ్య శ్రీ వెంకటేశ్వర ఏజెన్సీ అధినేత తిరుమలేశ్వర చౌదరి లత పాటు భారీ ఎత్తున రైతులు పాల్గొన్నారు.

సర్వసభ్యసమావేశంలో రచ్చ రచ్చ....!

- మండల అభివృద్ధి నిధులపై ఎంపీటీసీ ఫైర్
- విద్యుత్ ఏఈ సేవలకు సభ్యులు కితాబు
- అధికారుల డుమ్మా పై కలెక్టర్ కు పిర్యాదు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ హాలు లో శనివారం నిర్వహించిన సర్వసభ్యసమావేశం ఎంపిపి నాగరాణి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశం ఉదయం 10:30 గంటలకు ప్రారంభం కావలసిన ఉండగా ఎంపీటీసీ సభ్యులు,అధికారులు ఆలస్యంగా హాజరు కావడం తో 11 గంటలకు ప్రారంభం అయింది.ఈ క్రమంలో పెరుమాళ్ళపల్లి ఎంపిటిసి సభ్యులు తోకల మురళీధర రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి నిధులు అన్ని ఎంపిటిసి సిగ్మెంట్ల కు పారదర్శకంగా కేటాయింపులు చెయ్యలేదని ఎంపిడిఓ సుధాకర్ రావుపై రచ్చరచ్చ చేశారు.మండల కేంద్రంలో సచివాలయంలో గతంలో కార్యదర్శి గా పనిచేసిన సుజన భవననిర్మాణాల అనుమతులు కోసం డబ్బులు కట్టించుకొని అవినీతికి పాల్పడి వెళ్ళిపోయి ఏడాది గడుస్తున్నా ఎంపిడిఓ పట్టించుకోలేదని ఆరోపించారు. వివరణ ఇస్తూ మండల అభివృద్ధి నిధులు కేటాయింపులు ఎంపిపి నాగరాణి ఆధ్వర్యంలో మాత్రమే జరిగాయని తమకు పూర్తి బాధ్యత లేదని చెప్పారు.కార్యదర్శి నిధుల దుర్వినియోగం పై జిల్లా అధికారులకు నివేదిక ఇచ్చామన్నారు.అదేవిధంగా వెదురుకుప్పం గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం పౌష్టికాహారం సక్రమంగా లబ్ధిదారులకు అందించలేదని స్థానిక సర్పంచ్ శిల్ప,ఎంపిటిసి సభ్యులు రాధిక సభ దృష్టికి తెచ్చారు.విద్యుత్ ఏఈ రామాంజనేయులు సేవలు పాశంశనీయమని దేవరగుడిపల్లి సర్పంచ్ ఆశీర్వాదం ప్రజాప్రతినిధులు తరపున కితాబిచ్చారు. బొమ్మయ్యపల్లి సర్పంచ్ చొక్కా గోవిందు మాట్లాడుతూ వెలుగు కార్యాలయం పరిధిలో పని చేసే ఏరియా కోఆర్డినేటర్ దినేష్ రెడ్డి,డైరీ ఎపియం ధనంజయ రెడ్డి నెలల తరబడి విధులకు రావడంలేదని వాళ్ళని అడిగే దిక్కు లేరా అని ప్రశ్నించారు. అలాగే చెరువులు,కుంటలు సర్వే చేసి ఉపాధి హామీ పథకం ద్వారా ట్రేంచు లు కొట్టిం చాల న్నారు. ఎంపిపి నాగరాణి మాట్లాడుతూ వరుసగా 5 సమావేశాల కు హాజరుకాని అధికారుల పై కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సుధాకర్ రావు,తహసీల్దార్ పుల్లారెడ్డి ,జెడ్పిటిసి సభ్యులు సుకుమార్,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచులు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం కక్ష సాధింపుల చర్యలకు మూల్యమే

అమరరాజా ఫ్యాక్టరీ తరలింపు

- సిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఒక పరిశ్రమ కూడా స్థాపించలేదు మూతబడిన పరిశ్రమలు తెరవనూ లేదు నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలం చెందాడని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ.రామా నాయుడు ధ్వజమెత్తారు. రెండు రోజుల కు మునుపు అనంతపురం జిల్లా రాప్తాడు మండలంలోని పరిశ్రమ తెలంగాణకి తరలిపోగా,నేడు చిత్తూరు జిల్లా నుండి అమర్ రాజా ఫ్యాక్టరీ ? 9500 కోట్లతో తెలంగాణలో పరిశ్ర మ నెలకొల్పితే ఆంధ్ర ప్రజానీకానికి జిల్లా నిరుద్యోగులకు తీవ్రంగా నష్టం కలగబోతుందని పేర్కొన్నారు. చదువుకున్న యువకులకు ఉద్యోగాలు కల్పించక పోగా, సియం మొండి వైఖరి, కక్ష సాధింపు చర్యలు ఫలితమే అమర్ రాజా ఫ్యాక్టరీ తరలిపోయిందని వాపోయారు. జిల్లాలో ఉన్న వైసిపి పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు ,మంత్రులు దీనికి సమాధానం ఏం చెప్తారని ప్రశ్నించారు. రాయలసీమ గర్జన అంటే రాయలసీమ జిల్లాలో ముఠా కక్షలు పెంచడానికి ,ఉన్న పరిశ్రమలు మూసేయడానికా లేక పారిశ్రామిక అధిపతుల వద్ద నుండీ కప్పం వసూలు చేయడానికా గర్జనలని ఎద్దేవా చేశారు. చిత్తూరు జిల్లాలోని పాల డైరీ, షుగర్ ఫ్యాక్టరీలు, తెరిపించేందుకు గర్జన చేయాలని హితవు పలికారు.వీరి ఉత్తుత్తి గర్జన తో కడప స్టీల్ ఫ్యాక్టరీకి మోక్షమే లేకుండా చేశారని విమర్శించారు . చిత్తూరు జిల్లా వైసీపి పార్టీదీనికిభారీమూల్యం చెల్లించాల్సి వస్తుందని ఆయన పేర్కొన్నారు..

12వ అంతర్జాతీయ ఐ.పి.ఎల్.ఏ. గ్లోబల్ ఫోరమ్ -2022లో విశ్వం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి : ఈ రోజు తిరుపతి శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీలో జరిగిన 12వ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సస్టైన్‌ఏబుల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్క్యులర్ ఎకానమీ మరియూ ఐ.పి.ఎల్.ఏ. గ్లోబల్ ఫోరమ్-2022లో విశ్వం స్కూల్ విద్యార్థులు పి. ఉషారాణి మరియు జే. మహేశ్వరి పాల్గొని "బ్రిక్స్ మేకింగ్ విత్ వేస్ట్ ప్లాస్టిక్" అనేఅంశంపై ప్రాజెక్ట్‌నుచేసి ఉత్తమప్రతిభ కనబరిచి ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికను డా॥సాదెన్ కే.ఘోష్ చేతల మీదుగా అందు కున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి విశ్వం విద్యార్థులను విశ్వం విద్యాసంస్థల అధినేత డాక్టర్ యన్.విశ్వనాథ్‌రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వ చందన్ రెడ్డి,హెడ్ మాస్టర్ పి.సి.సుబ్రమణ్యం, ప్రాజెక్ట్ గైడ్ టీచర్ ఏ.ప్రసన్న కుమారి విద్యార్థులను అభినందించారు.

ఆర్ బి కెలో ఎరువులు సిద్ధం

విశాలాంధ్ర - ఏర్పేడు : మండలం యం డి పుత్తూరు గ్రామ ఆర్ బి కె నందు రబీ సీజన్ నకు కావలసిన ఎరువులు సిద్ధంగా ఉన్నట్లు సర్పంచ్ మోహన ప్రియ తెలియచేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామ ఆర్‌బికె నందు రబీ సీజన్ నకు పంటలకు అవసరమైన అడుగు ఎరువులు యూరియ:-266.50/- మరియు 20:20:0:13:-1350/- రూపాయ లకు తమ తమ పట్టాదారు పాసుపుస్తకాలతో వచ్చి కొనుగోలు చేయగ లరని కోరారు. పంట పెట్టుటకు ముందే ఎరువులు గ్రామంలోనేఅందు బాటులో ఉన్నందుకు రైతులు ఆనందం వ్యక్తపరిచారు.

జగన్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుదాం

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రజా వ్యతిరేక విధా నాల కు పాల్పడుతున్న జగన్ ప్రభుత్వానికి గుణ పాఠం చెబుదామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలిచలపతినాయుడు పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం లింగమ నాయుడుపల్లె పంచాయతీలో శనివారం 'ఇదేంఖర్మ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాలి చలపతి నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైసీపీ అధికారం లోకి వచ్చాక అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెంచడంతో పేద, మధ్య తర గతి ప్రజల బతుకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. లింగ మనాయుడుపల్లి పంచాయతీలో గృహనిర్మాణ పథకంలో నిర్మించిన ఇళ్లకు ఇప్పటి వరకు బిల్లులు చెల్లించక పోవడంతో లబ్దిదారులు అనేక ఇబ్బం దులు పడుతు న్నారనిఆయనవాపోయారు.లింగమనాయుడుపల్లె పంచాయతీలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డిహయాంలో జరిగిన అభివృద్ధి తప్ప... వైసీపీ హయాంలో చేసింది శూన్యమన్నారు. చెరువులకు మరమ్మ తులు చేయక పోవడంతో వర్షపు నీరు వృథాగా పోతోందన్నారు. ప్రజలు బతు కులు మారాలన్నా... నిరుద్యోగం పోవాలన్నా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మం డల అధ్యక్షులుగాలి మురళీనాయుడు,నాయకులు శంకర నాయుడు, బాలా జీ, కమలాకర్, శ్రీనివాసులు, చిన్న రంగయ్య, కొప్పల అంకయ్య, వినా యక, సురేష్, గంగయ్య, వినోద్,రూపేష్,పెద్దరంగయ్య,ఓసూరయ్య,గంగయ్య పాల్గొన్నారు.

ఎస్‌విఎస్ఎస్‌సి డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఎస్‌విఎస్ఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సూళ్లూరుపేట నందు పని చేయుచున్న భౌతికశాస్త్ర అధ్యాప కులు డా వై జీవి రాజు ఆధ్వర్యంలో " ప్రిపరేషన్ అండ్ క్యారార్ట రైజేషన్ ఆఫ్‌పివిడి యస్‌కోహెచ్ .ఫ్.పి బేసెడ్ నానో కాంపోజిట్ పాలిమర్ ఎలక్ట్రో లైట్ పిలిప్ఫర్ సాలిడ్ స్టేట్ బ్యాటరీ అప్లికేయన్స్" అనే అంశం మీద ఎస్.రామయ్య పరిశోధన చేసినందుకు డాక్టరేట్ పట్టాను వి ఎస్ నెల్లూర్ వారు ప్రధానంచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళా శాల నందు గైడ్‌రాజాను,పరిశోధకుడురామయ్యనిశాలువతో సత్క రించి, అభినందనలు తెలియజేశారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ఎల్‌బి. శంకరశర్మ మాట్లాడుతూ మన కళాశాల అధ్యాపకు లందరు తమ తమ విభాగం నందు మంచి పరిశోధనలు చేసి, కళాశాలకు మంచి గుర్తింపును తీసుకురావాలనితెలియజేశారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర- చంద్రగిరి: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సంద ర్భంగా చంద్రగిరిలోని భవితా కేంద్రం నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి మండల అధ్యక్షులు హేమేంద్ర కుమార్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారిని ఎస్ లలిత కుమారి ముఖ్య అతిథులుగా విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు ఔరంగజేబు , లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమయ్య సెక్రటరీ వికాస్ సభ్యులు, రిటైర్డ్ హిందీ ఉపాధ్యా యులు వెంకట రెడ్డి , బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటనా రాయణ చౌదరి , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొండవాడ ప్రధానోపాధ్యాయులు సుజాత , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సింగాపురం ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్ , రిసోర్స్ టీచర్స్ శ్యామలాదేవి ,రాజేశ్వరి గార్లు, సిఆర్పిలు , కేర్‌గివర్‌సుమ,విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

లారీ ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మండలం లోని ఏ పీ ఎల్ ఫ్యాక్టరీ సమీపం లో జాతీయ రహదారి పై శనివారం జరిగిన రోడ్ ప్రమాదం లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందడం జరిగింది, చెన్నై నుండి నెల్లూరు వైపు వెళుతున్న కంటైనర్ లారీ మోటార్ బైక్ ను ఢీకొట్టడం తో బైక్ పై వెళుతున్న గుర్తుతెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది, బైక్ నెంబర్ ఎపీ 03 ఆణ 8232 కావడం తో మృతుడు తమిళ నాడు వాసిగా ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు, సూళ్లూరు పేట ఎస్సై రవిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలకు సన్నద్ధం

- ఏఐటియుసి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో రామానాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలు చేస్తున్నది -ఏఐటి యుసి అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామా నాయుడు అన్నారు.. తిరుపతి బైరాగిపట్టెడలో గల గందమనేని శివయ్య భవన్ లో జరిగిన ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన ప్రసంగించారు. దేశంలో గాని రాష్ట్రంలో గాని కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పైన. ఎప్పటికప్పుడు కార్మికులను చైతన్య పరుస్తూ పోరాటాలకు సన్నద్ధం చేస్తున్నామని .అందులో భాగంగా తిరుపతి జిల్లాలో కార్మి కులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ సమావే శంలో చర్చించడం జరిగింది. అందులో ప్రధానంగా భవననిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 12వ తేదీన తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాల యం వద్ద ఇసుక అక్రమ రవాణా అక్రమ దం దాలకు వ్యతిరేకంగా ధర్నా. నిర్వహించాలని అలాగే స్కీం వర్కర్స్. మధ్యాహ్న భోజన కార్మి కుల కొత్త మెనూ కు వ్యతి రేకంగా .. జీతాల పెంపు కోసం. గుర్తింపు కార్డుల కోసం .వారి సమస్యల పరిష్కారం కోసం. కలెక్టర్ కార్యాలయంవద్దధర్నా నిర్వహించాలని ..అసంఘటితరంగ కార్మికులు . కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు. టిటిడిలో పనిచేస్తున్న వేలాది మంది కార్మి కులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరిగిందని .ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా .విభజన హామీల సాధనకోసం .రానున్న రెండు నెలల కాలంలో ఈ జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్ర మాలకు ఈ సమావేశం రూపకల్పన చేసినట్లు రాధాకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కే కుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా నాయకులు ఎన్ డి రవి .శివ .చంద్రశేఖర్ రెడ్డి.శివ. నాగరాణి.శ్రీరాములు. నాగరాజమ్మ.జాన్. రాజా. చలపతి.మణి. మరియు జిల్లా ఆఫీసు బేరర్స్ పాల్గొన్నారు

పకృతి వనరులను కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు అంధకారమే: ఎంపీపీ

విశాలాంధ్ర- సత్యవేడు: పకృతి వనరులను కాపాడుకోకపోతే భవిష్యత్తు తరాలకు అంధకారమేనని సత్యవేడు ఎంపీపీ ప్రతిమ స్పష్టం చేశారు.శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి వనరుల పరిరక్షణపై ఎంపీపీ ప్రతిమ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతిమ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు వ్యవసాయంపై ఆధారపడినవారు ప్రథమ ఉత్పత్తి దారులు అన్నారు. ఈ ఉత్పత్తి పైనే పట్టణ ప్రజలు ఆధారపడతారని ఆమె గుర్తు చేశారు. వ్యవసాయం పాకృతీయా భద్రతపై ఆధారపడి ఉంటుందన్నారు. దీనికి లోటు ఏర్పడినప్పుడు వ్యవసాయం పైన, ఉత్పత్తి పైన ప్రభావం పడుతుందన్నారు. అందువల్ల సహజ వన రులను ధ్వంసం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయకుమారి, ఎంఈఓ రవి,ఉపాధి ఏపీవో భాస్కరయ్య,సత్యవేడు పంచాయతీ సెక్రటరీ ముని రవికుమార్,వైస్ఎంపీపీ సరోజినీ,మండల పరిషత్ కోఆప్షన్‌సభ్యురాలు మస్తానమ్మ, సర్పంచులు మధుసూదన్ రావు,పోలమ్మ,రవి రెడ్డి, మునుస్వామి,జయ,శేఖర్,శివరంజని, వైఎస్ఆర్సిపి నేతలు బెల్ట్‌రమేష్,శ్రీనివాసులురెడ్డి, రమణ,సన్నాసయ్య,ఎఫ్ఈఎస్ ఇన్చార్జి లు భానుమనీ,సామివెల్,పలువురు పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో కార్మికులు నిరసన

విశాలాంధ్ర - రేణిగుంట : ఐ.ఎం.ఎఫ్.ఎల్. డిపో కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. రేణిగుంట మండలం ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో నందు ఆరవ రోజు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హమాలీలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి జే వి చలపతి, ఏఐటీయూసీ అధ్యక్ష , కార్యదర్శులు వి కార్తీక్, బి. మోహన్ రెడ్డి గౌరవ సలహాదారు మురళి లు మాట్లాడుతూ గత ఆరు రోజులుగా ఐఎంఎఫ్ఎల్ డిపో కార్మికులు వినూత్న ఈతిలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కూలి రేట్లు ఇంకా పెంచలేదన్నారు. రెండు సంవత్సరాలకు ఒకసారి కూలి రేట్లు పెంచాల్సిన ప్రభుత్వం, చీప్ లిక్కర్ మందు రేట్లు మాత్రం పెంచారు గాని అందులో పని చేస్తున్నటువంటి కార్మికులకు కూలీ రెట్లు మాత్రం పెంచలేదన్నారు. బాక్స్ కి ఏడు రూపాయల నుండి పది రూపా యలకు పెంచి కార్మికులని ఆదుకోవాలని అన్నారు. వారికి ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్. సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తిం చాలని, వారికి రిటైర్మెంట్ పెన్షన్ ఇవ్వాలని, డిపో నందు మరుగుదొడ్లు కట్టించాలని, కార్మికులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో దశలవారీగా ధర్నా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని గద్దె దింపేంత వరకు పోరాడు తామనిఏఐటీయూసీహెచ్చరికచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎఫ్ఎల్ డిపో కార్మికులు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

మహిళా జూనియర్ కళాశాలలో గీతా జయంతి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో "గీతా జయంతి" వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా 12వ అధ్యాయమైన భక్తి యోగంలోని 20 శ్లోకాలను పారా యణం చేయడం జరిగి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఇస్కాన్ ప్రవచకులు నిత్య ముక్త దాస్, శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహదేవమ్మ విచ్చేసి భగవద్గీతలోని 18 అధ్యాయాలను క్లుప్తంగా వివరించి గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన సారాంశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. భువనేశ్వరి, డాక్టర్ కల్పన, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా విభిన్న ప్రతిభవంతుల దినోత్సవం

విశాలాంధ్ర - ఏర్పేడు : భవితకేంద్రం నందు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల వైస్ ఎంపీపీ జమ్మల శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రభుత్వము విభిన్న ప్రతిభావంతులకు సాధికారిక సామాజిక భద్రతలు ఉన్నతంగా భిన్న ప్రతిభావంతులకు ఊతమిచ్చేలా సంక్షేమం విద్య వైద్యం ఉపాధి అందిస్తున్నదని తెలిపారు .మండల విద్యాశాఖ అధికారిని ప్రేమలత మాట్లాడుతూ భవిత కేంద్రంలో అందిస్తున్న సేవలు విద్యార్థుల కోసం అందిస్తున్న ఫిజియోథెరపీ స్కాలర్షిప్లు గురించి వివరించారు . ఏర్పేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యం సరిగా లేని పిల్లలకు ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వినికిడి యంత్రములు 12 వీల్ చర్చ్ మూడు అందించారు. ఆటలు పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందించారు .ఈ కార్యక్రమంలో ఏర్పేడు సర్పంచ్ శివయ్య ప్రజాప్రగతి ట్రస్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ భవిత కేంద్రం నిర్వాహకులు స్వర్ణలత హుస్సేన్ విభిన్న ప్రతిభావంతుల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పరికరాల పంపిణీ



విశాలాంధ్ర - గూడూరు : గూడూరులోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రం లో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు పరికరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండీ. రవూఫ్, మాధవి, ఉపాధ్యాయులు జ్యోతిర్మయి, అజయ్ బాబు, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్ అందించిన సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోనిపాడు గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఎంఈఓ సుబ్రహ్మణ్యం గారు చేతులు మీదుగా దివ్యాంగుల విద్యార్థికి వీల్ చైర్ ఇవ్వడం జరిగింది. ఎంపీపీ ఎస్ జీవీ సుబ్రహ్మణ్యం, టీ వరలక్ష్మి ,సిహెచ్ అమూర్త,, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి దివ్యాంగుల 2000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. ఎల్ హిమబిందు, డి లావణ్య ,జి భరత్ అనే విద్యార్థులకు వీల్ చైర్ ఎంఈఓ చేతుల మీదగా అందించడం దివ్యాంగుల దినోత్సవం రోజు ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగం అయినందువలన బాధపడకుండా వారు విద్య అర్హత సక్రమంగా నిర్వహించి విద్యా అభ్యసించి శిఖరాలకు ఎదిగే విధంగా ప్రయత్నించాలని వారు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వీర కుమార్, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

ఎస్వీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

-వైయస్సార్ విద్యార్థి విభాగం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్న శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్వీఎస్ సత్యనారాయణను వెంటనే సస్పెండ్ చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం యూనివర్సిటీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన విద్యార్థి నాయకులతో కలిసి శనివారం వర్సిటీ ఉపకులపతి కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగం నందు మొదటి సంవత్సరం చదువుతున్న బి. బోస్ ప్రణదీప్ (రోల్ నెంబర్ 12114 020) కు ద్వితీయ సెమిస్టర్ లో 81% హాజరు ఉన్నా హాల్ టికెట్ ఇవ్వకుండా మానసిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పరీక్షల సమయంలో విద్యార్థులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. ఇప్పటికైనా స్పందించి విద్యార్థికి హాల్ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నరేష్ ,యుగంధర్, అజయ్, పవన్, ముని, నవీన్, తరుణ్, జగన్నాథం, ప్రశాంత్, గౌతమ్, దేవేంద్ర, ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహం చట్టరీత్యా నేరం

-న్యాయవాది గరికపాటి రమేష్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, కనుక బాల్య వివాహాలను చేయకూడదని, బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరిం చాలని న్యాయవాది గరికపాటి రమేష్ తెలిపారు. శ్రీకాళహస్తి మండలంలోని పుల్లారెడ్డి కండ్రిగ గ్రామంలో వైయస్సార్ క్రాంతి పథకం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన, ప్రపంచ వికలాంగుల దినోత్సవం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయవాది రమేష్ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరము, అలాగే బాల్య వివాహాలు చేసుకున్నావారు, వారికి సహకరించిన వారికి కఠిన శిక్ష ఉంటుందని తెలిపారు. బా ల్య వివాహము అనగా యుక్త వయసు రాక మునుపు అనగా బాల్య దశలో చేసే వివాహము. నేడు చట్ట ప్రకారము 18 సంవత్సరాల వయసు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి జరిగే వివాహమును బాల్య వివాహముగా చెప్పవచ్చునని తెలిపారు. పూర్వము బాల్య వివాహాలు ఎక్కువగా జరిగేవి. దీనికి పెక్కు కారణములున్నాయన్నారు. బాల్య వివాహాల ప్రభావం ఎక్కువవుంటుందని చెప్పారు. చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారని, చిన్న వయస్సులోనే గర్భవతులు కావడం వారి ఆరోగ్య పరిస్థితి, ఎదుగుదల తగిపోతుంది అన్నారు. కావున బాల్యవివాహం నిర్ములనకు ప్రతిఒక్కరు సహకరించాలని కోరారు. మీ ఊరిలో ఏ సమస్య వున్నా తెలపాలన్నారు. అలాగే న్యాయ సలహాలకు 15100 ఫోన్ నెంబర్ గాని తెలియజేయవలసిందిగా కోరారు.

పేటలో ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

విశాలాంధ్ర -సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని భవిత కేంద్రం నందు శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం ను ఉపా ధ్యాయురాలు వీటి భార్గవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మొదటగా విద్యార్థుల తల్లిదండ్రులకు ర్యాలీ నిర్వహించి అనంతరం విద్యార్థులచే డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ఏపీఎం హేమమాలిని ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులు ఎం ఎం చంద్రబాబు, అలవల భాస్కరు లలిత గవర్నమెంట్ ప్రధానోపా ధ్యాయులు గజేంద్ర పాల్గొన్నారు అనంతరం డ్రాయింగ్ ,డాన్స్ కాంపి టీషన్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యా విధానం

- అదనపు గదుల భవన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ విద్యా విధానములో మార్పులు తీసుకొ స్తున్నట్లు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. శనివారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన అదనపు గదులను ఆయన ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి, జడ్పీటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాలాజీ రెడ్డి,బెల్ట్ రమేష్ తదితరులు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేటు విద్యను అందిం చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రభుత్వ బడులలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే నాడు నేడు మొదటి విడతలో ప్రభుత్వ బడుల రూపు రేఖలు మార్చడంతోపాటు విద్యార్థు లకు అవసరమైన వసతులను కల్పించినట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,ఎంపిటిసి శరవణ, సర్పంచులు గోవింద్ స్వామి,రూబెన్,శేఖర్, వైఎస్ఆర్సిపి నేతలు గురుప్రసాద్, రమణ రాబర్ట్, మాజీ సర్పంచ్ గోవిందస్వామి,టెంకాయ కిష్టయ్య,సోమశేఖర్, కుమార్, ఎంపీ రవి, మునికృష్ణయ్య, అపరంజి రాజు,పెద్దిరెడ్డి వంశి రెడ్డి,భవన గుత్తేదారులు చిట్టిరెడ్డి, తహసిల్దారు సుబ్రహ్మణ్యం,ఎంపీడీవో విజయకుమారి పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వికలత్వం మరిచి మనోధైర్యంతో ముందడుగు వేయాలి

- దివ్యాంగులకు స్వచ్ఛాంధ్ర చైర్ పర్సన్ పిలుపు

విశాలాంధ్ర - గూడూరు : ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ సంస్థ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ ట్రస్టు సహకారంతో శనివారం పట్టణంలోని షాదీమంజిల్ లో దివ్యాంగుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా స్వచ్ఛాంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ హాజరయ్యారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు దివ్యాంగులను ఆమె సన్మానించారు. అనంతరం దేవసేనమ్మను సంస్థ ప్రతినిధులు సత్కరించారు. పీఎస్ఆర్ ట్రస్టు తరపున 50వేల రూపాయలను రెడ్ సంస్థకు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. వికలత్వం మరిచి మరో ధైర్యంతో ముందుడుగు వేయాలని దివ్యాంగులకు పిలుపునిచ్చారు. రెడ్ సంస్థ మరికొందరు దివ్యాంగులకు చేయూత అందించడం అభినందనీ యమని తెలిపారు. పీఎస్ఆర్ ట్రస్టు తరపున సంస్థకు తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థలు, పార్టీల నాయకులు బషీర్, కరిముల్లా, గఫూర్, గోపాల్‌యాదవ్, సాయి, ముని, కోడిపర్తి శ్రీధర్, రాజేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కురుగొండ్లని ఆహ్వానించిన డాక్టర్ మస్తాన్‌యాదవ్

విశాలాంధ్ర- వెంకటగిరి: వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు డాక్టర్ బొలిగల మస్తాన్ యాదవ్ .అనంతరం ఈ నెల 7వ తేదీన వెంకటగిరి శ్రీకృష్ణ మందిరం పక్కన మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ నూతన ప్రారంభోత్సవానికి కురుగొండ్ల రామకృష్ణ ని ఆహ్వానించారు.

అన్ని రంగాల్లో దివ్యాంగులు ముందుండాలి: జడ్పిటిసి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలంటూ జడ్పిటీసి ప్రతిమ పేర్కొన్నారు మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో శనివారం దివ్యాంగుల దినోత్సవం కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి కె రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి ప్రతిమ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకుం టున్నారాన్నరు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులతో పాటు తల్లిదండ్రులు ఐఈఆర్ టీడబ్ల్యు ఆర్ అయ్యప్ప రెడ్డి, పాల్గొన్నారు.

ఇస్కఫ్ సభలను జయప్రదం చేయండి: చిన్నం కాలయ్య

విశాలాంధ్ర- వెంకటగిరి: నేడే ఇస్కఫ్ వెంకటగిరి నియోజకవర్గ మహాసభను జయప్రదం చేయండి. అని ఇస్కఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నం కాళయ్యఒక ప్రకటనలో కోరారు. ఈ మహాసభకు మేధావులు, విద్యావంతులు, అందరూ ఆహ్వానితులే,ఈ మహాసభ ముఖ్య ఉద్దేశం. ఈదేశంలో ఉన్న మేధావులు, అభ్యుదయవాదులు, కళాకారులు, శాంతికాముకులు, అందరూ ఒక తాటి మీదకు రావా లని దేశం సౌభాగ్యంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరు. ఈ మహాసభకు హాజరు కావాలని కోర డం జరిగింది. ఈ మహాసభకుముఖ్య నాయకులు,ఇస్కఫ్ రాష్ట్ర కార్యదర్శి తుంగ శ్రీధర్ ,కె. శ్రీని వాసులు తాసిల్దార్.పబ్లిక్ ప్రాక్యూటర్ (పిపి) కె.జె. ప్రకృతి కుమార్ నక్క భానుప్రియ చైర్మన్ వెంక టగిరిపురం పురపాలక సంఘం.శాతరాజు బాలయ్య వైస్ చైర్మన్ వెంకటగిరి పురపాలక సంఘం. వెంకటేశ్వరరావు రాష్ట్రడైరెక్టర్‌పద్మశాలి కార్పొరేషన్.శ్వెంకటేశ్వర్లు ఎం ఈ ఓ వెంకటగిరి. పి మురళి సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి.టి.శ్రీనివాసులు ఎస్టీయూతిరుపతి జిల్లా అధ్యక్షులు.పులి శ్రీకాంత్ హ్యూమన్ రైట్స్‌రాష్ట్రప్రధానకార్యదర్శిఎండిసలీంకోశాధికారిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వెంకటగిరి కావున వెంకటగిరి నియోజకవర్గ ప్రజలు మేధావులు ఈసభను విజయవంతం చేయాలన్నారు.

వెంకటగిరిలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-వెంకటగిరి: ప్రపంచ దివ్యా ంగుల దినోత్సవం పురస్కరిం చుకుని.3 డిసెంబర్ 2022 శనివారం ఉదయం 10 గంటలకు... వెంకటగిరి పట్టణం భ్రమ రాంబ థియేటర్ ప్రక్కన గల (మహిళా డిగ్రీ కళాశాల కాన్ఫరెన్స్ హాల్‌లో... "జాతీయ వికలాంగుల హక్కుల సాధన సంస్థ" ఆధ్వర్యంలో... ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు చిగురు పాటి పవన్ నిర్వహించారు. ఈ సందర్భంగా " జాతీయ వికలాంగుల హక్కుల సాధన సంస్థ" ప్రారంభ బ్రోచర్‌ను... పట్టణ ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు ఈ సంద ర్భంగా అధ్యక్షత వహించిన చిగు రుపాటి పవన్ మాట్లాడుతూ చిన్నతనంలో పోలియో వ్యాధికి గురై రెండు కాళ్లు పనిచేయకపోవడంతో తిరుపతి బర్డ్స్ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్న తర్వాత తాను నలవు నడవ గలుగుతున్నానని వికలాంగుడుగా ఏనాడు బాధపడలేదని ధైర్యంతో ముందుకు వెళ్లాలని తెలిపారు ఏపీపీ ప్రకృతి కు మార్ మాట్లాడుతూ శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ మానసికంగా చాలా ధైర్యవంతులని ప్రతి పనిని ఎంతో తెలివిగా చేయగలరని దేవుడు వారికి ఇచ్చిన వరమని తెలిపారు సీనియర్ న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విక లాంగుల సం ఘానికి గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ ఉన్నానని వారికి ఎలాంటి సాయం కావాలన్నా చేకూరు స్తానని తెలిపారు టిడిపి యువ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ వికలాంగుడు ఎల్లవేళలా ఆధైర్య పడ కుండా దివ్యాంగుల మన భావన లేకుండా మనోధైర్యంతో ముందుకు వెళ్లాల నిసూచించారు. ఈకార్యక్రమంలోనాయకులు రాజేశ్వరరావు బాలయ్య సహదేవయ్య రమాకాంత్ తదితరులు పాల్గొ న్నారు పై కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన ముఖ్యులు, దివ్యాంగుల శ్రేయో భిలాషులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, దివ్యాంగులు పాల్గొంటారని తెలిపారు.

పోగొట్టుకున్న నగదు అప్పగింత

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రీనివాసమంగా పురంలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆల యంలో భక్తుడు పోగొట్టుకున్న నగదును సిబ్బంది నిజాయితీగా తిరిగి అప్పగించారు. ఆలయంలో కల్యాణోత్సవం సమయంలో కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన కె.జనార్ధన్ శెట్టి రూ. 44,613/- నగదు ఉన్న కవరు జారవిడుచుకు న్నారు. అక్కడ వాహనం బేరర్‌గా ఉన్న మునిరెడ్డి దాన్ని గుర్తించి అధికారులకు అప్ప గించారు. ఆర్జితం ఇన్స్పెక్టర్ ఏ.ధనశేఖర్, జమేదార్ చిరంజీవులు మైక్ లో ప్రకటన చేసి కె.జనార్ధన్ శెట్టికి సదరు నగదు అప్పగించారు.

విజేత పాఠశాలలో ఘనంగా ఫ్రూట్స్ డే వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : విజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ఫ్రూట్స్ డే వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులకు రకరకాలైన పండ్లను గురించి, వాటి రంగు రుచి పోషకాల గురించి విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు పండ్ల ద్వారానే పొందగలరని పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి చిన్నారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాం. ఉమా సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.